# ఘనంగా 78 స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**-పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి**

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

ఈ రోజు 78 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీభవన్ లో రంగారెడ్డి జిల్లా పార్టి ఆఫీస్ ఆవరణలో చల్లా నర్సింహా రెడ్డి గారు జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింద. చల్లా నర్సింహా రెడ్డి గారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి పొందిన తర్వాత మనకు స్వాతంత్ర్యం లభించింది. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్రం చట్టం కింద రాజ్యాంగ అధినేత గా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్ గాను మనకు స్వాతంత్ర్యం సిద్దించింది. అయితే అప్పట్లో రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ కమిటీ అధ్యక్షునిగా బాబా సాహెబ్, అంబేద్కర్ కీలక బాధ్యతలు చేపట్టారు.రాజీవ్ గాంధీ గారు 40 ఏళ్ళ వయసులో భారత యువ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరు కావచ్చు. ఆయన తల్లి ఇందిరాగాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. ప్రఖ్యాతివహించిన ఆయన తాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వేచ్ఛా భారతానికి తొలి ప్రధానిగా బాధ్యతలు చైపాటినారు మరియు సోనియా గాంధీ గారు జాతీయ సలహా కమిటీ మరియు UPA అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు సమాచార హక్కు చట్టాన్ని చట్టంగా చేయడంలో ఆమె ముఖ్యమైన పాత్ర పోషించారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్లు అల్లూరి పుల్లయ్య,యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్పొకె పర్సన్ తారీగొప్పుల మహేందర్ , కే పృథ్వీరాజ్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

## మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ సెక్రటరీ మేనేజింగ్ డైరెక్టర్ దనకిషోర్ గారు మరియు చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి గారితో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. చైర్మన్ నరసింహ రెడ్డి గారు మాట్లాడుతూ.... అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన అర్హుతగల ప్రజలకు అందేటట్లు చూడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వానికి సహకరించి కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు, సహకారంతో ఎల్లపుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ మనేజర్ కే.వి. నరసిహ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ విశ్వనాథ రాజు గారు , EE జ్యోతిర్మయి గారు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్లు సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీలు అబ్దుల్ బారి, సురేష్ గౌడ్, నవీన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ మంగళారం గోవర్ధన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్పోక్ పర్సన్ తారీగొప్పుల మహేందర్, శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ లీడర్ సాయికిరణ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగ 78 వ స్వాతంత్ర్య దినోత్సవంలో






ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనుజిల్లా కలెక్టర్ శశాంక్ గారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాలను ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి గారు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు, శాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ గారు, తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి గారు, ముదిరాజ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ మరియు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు, కలెక్టర్ తదితరులతో కలసి పరిశీలించారు. ఉత్తమ సేవందించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా స్వేచ్ఛ ‌ఎల్బీనగర్ ఆగస్టు

వనస్థలిపురం డివిజన్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వనస్థలిపురం డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్త పలు కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో దేశభక్తుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక BRS నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మేనేజింగ్ డైరెక్టర్ దనకిషార్, చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ సెక్రటరీ-మేనేజింగ్ డైరెక్టర్ దనకిషార్ గారు మరియు చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి గారితో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. చైర్మన్ నరసింహా రెడ్డి గారు మాట్లాడుతూ.... అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన అర్హుతగల ప్రజలకు అందేటట్లు చూడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వానికి సహకరించి కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు, సహకారంతో ఎల్లపుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ మనేజర్ కే.వి. నరసిహ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ విశ్వనాథ రాజు గారు , జ్యోతిర్మయి గారు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్లు సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీలు అబ్దుల్ బారి, సురేష్ గౌడ్, నవీన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ మంగళారం గోవర్ధన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్పోక్ పర్సన్ తారీగొప్పుల మహేందర్, శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ లీడర్ సాయికిరణ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.





## ముస్త్యాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 78వ స్వాతంత్ర వేడుకలు





ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

ముస్త్యాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 78వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా కామ్రేడ్ కొంగారి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ఆధ్వర్యంలో తల్లి గాని, తండ్రి గాని కోల్పోయిన విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను మరియు పదవ తరగతిలో ఉత్తీర్ణులై మొదటి స్థానం సాధించిన ఒక్కరికి, రెండవ స్థానం సాధించిన నలుగురు విద్యార్థులకు మెమెంటోలను ప్రధానం చేయడం జరిగింది. మరియు తల్లిదండ్రులను కోల్పోయినపిల్లలకు గాను వారి చిన్న,చిన్న అవసరాలకు స్టడీ మెటీరియల్ అందించే సదుద్దేశంతోఈరోజు కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలను హెచ్ ఎం గారికి అందజేయడం జరిగింది. ఈ పిల్లల కు అవసరమైన స్టడీ మెటీరియల్ సమకూర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కొంగరి నారాయణ విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో ,శాధికారి ఎండి ఎజాస్ ,సభ్యులు అర్కాల సూర్యనారాయణ, రేపాక కుమార్, చంద్రమజూందార్, గుండ్ర రవీందర్ చింత కింది డానియల్, మైసంపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

